# అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు
- కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న దఫేదార్ రాజు

నిజాంసాగర్/ గాంధారి/ సదాశివనగర్, అక్టోబర్ 5: అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని ఆయా గ్రామాల యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను గురువారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇప్పటివరకు మహిళలు, పురుషులు, వృద్ధుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ప్రస్తుతం యువకులకు క్రీడా సామగ్రిని అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు విఠల్, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు వాజిద్‌అలీ, నర్సింహారెడ్డి, కళ్యాణీ విఠల్‌రెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కేసీఆర్ క్రీడా సామగ్రిని(కిట్లను) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాధాబలరాం, జడ్పీటీసీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. యువకులను క్రీడల్లో ప్రోత్సహించడంతో పాటు వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ క్రీడా సామగ్రిని అందజేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల యువకులకు 44 స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు.సదాశివనగర్‌లోని రైతువేదిక భవనంలో మండలంలోని 24 గ్రామాలకు చెందిన యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎంపీపీ అనసూయా రమేశ్, జడ్పీటీసీ నర్సింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, ఎంపీవో సురేందర్ రెడ్డి, జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు మొహినుద్దీన్, సర్పంచులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, పైడి జానకి, శంభు లలితా బాయి, ఎర్రం నర్సయ్య, సాయిరెడ్డి, మోతె సాయవ్వ, సుందరమ్మ, కవిత, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, విండో చైర్మన్ కమలాకర్ రావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ సామాజిక ప్రజావేదిక

పెద్ద కొడప్‌గల్, అక్టోబర్ 5: మండలంలో జూన్ 2021 నుంచి 2023వరకు చేపట్టిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజా వేదికను మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించారు. డీఆర్డీవో సాయన్న, ఏపీడీ రాంనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మృతులు, వివాహాలు చేసుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లపై కూడా డబ్బులు డ్రా చేసినట్లు గుర్తించారు. మస్టర్లు, రికార్డులు సరిగా లేకపోవడంపై ఏపీఎం సుదర్శన్‌పై డీఆర్డీవో ఆగ్రహం వ్యక్తంచేశారు. దుర్వినియోగమైన డబ్బులను రికవరీ చేయాలని ఆదేశించారు. ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎస్ఆర్పీ కొమురయ్య, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసుపుబోర్డు ప్రకటన ఎన్నికల జిమ్మిక్కే

- రైతు నాయకుడు కోటపాటి నర్సింహనాయుడు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోటపాటి నర్సింహనాయుడు

ఆర్మూర్, అక్టోబర్5; నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటన కేవలం ఎన్నికల జిమ్మిక్కేనని తెలంగాణ పసుపు రైతుల సంఘం అధ్యక్షుడు , బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోటపాటి నర్సింహనాయుడు అన్నారు. ఆర్మూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2006 నవంబరు 26న ఆర్మూర్‌లో తన ఆధ్వర్యంలో మొట్టమొదటి సమావేశంలో తీర్మానించిన డిమాండ్లలో ఒకటి పసుపు ప్రత్యేక బోర్డు, మద్దతు ధర, పసుపు పరిశోధన కేంద్రమన్నారు. 17 ఏండ్ల తర్వాత పసుపు రైతుల కల నెరవేరబోతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. కానీ పసుపు బోర్డు ప్రకటించారు తప్ప విధి విధానాలు, బడ్జెట్ కేటాయింపులు, పసుపునకు మద్దతు ధరపై స్పష్టత లేదన్నారు. కేవలం బోర్డుతో రైతులకు ప్రయోజనం ఉండదని తెలిపారు. 2014లో అధికారంలోకి రాగానే పసుపు బోర్డ్ సాధ్యం కాదన్నారని, అదే 2019 ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చి నాలుగున్నరేండ్లు కాలయాపన చేసి ఇప్పుడు ఎన్నికల ముందు ప్రకటించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో సైతం పసుపునకు ఎంత మద్దతు ధర ఇస్తారో, ఎన్ని కోట్ల బడ్జెట్ కేటాయిస్తారో స్పష్టత ఇవ్వలేదన్నారు. 2014నుంచి 2019 వరకు ప్రస్తుత ఎమ్మెల్సీ.. అప్పటి ఎంపీ కవిత ఎంతగానో పోరాడినా కేంద్రం స్పందించలేదన్నారు. నివృత్తి చేయడానికి కేంద్రం వెంటనే బిల్లు పెట్టి 1986 స్పైసెస్ బోర్డ్ చట్టానికి సవరణ చేసి పసుపునకు ప్రత్యేక బోర్డు, బడ్జెట్, మద్దతు ధర రూ.15వేలు నిర్ణయించాలని కోటపాటి డిమాండ్ చేశారు. పసుపు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి గంగారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# ‘హలో వడ్డెర - చలో ఎల్లారెడ్డి’ పోస్టర్ల ఆవిష్కరణ




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 5: ‘హలో వడ్డెర – చలో ఎల్లారెడ్డి’ పోస్టర్లను ఎల్లారెడ్డి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎనిమిది మండలాల కుల సంఘాల నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈనెల 8న ఆదివారం ఎల్లారెడ్డి నియోజక వర్గ స్థాయి వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, ముఖ్య అతిథులుగా జరెపెటి సత్యనారాయణ (తెలంగాణ వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయం ట్రస్ట్ చైర్మన్), ఎత్తరి అంతయ్య (తెలంగాణ వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయం ట్రస్ట్ వైస్ చైర్మన్) హాజరవుతారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల వడ్డెర కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీశ్‌కుమార్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, తాడ్వాయి, రామారెడ్డి, సదాశివనగర్, గాంధారి, రాజంపేట్ మండలాల వడ్డెర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ గల్లంతు విషాదాంతం

- రేపు సాయంత్రం లేదా ఎల్లుండి కుమ్మన్‌పల్లికి రానున్న జవాన్ భౌతికకాయం
- సైనికలాంఛనాలతో జరుగనున్న అంత్యక్రియలు



నీరడి గంగాప్రసాద్ (ఫైల్)

బోధన్, అక్టోబర్ 5: సిక్కిం రాష్ట్రంలోని తీస్తా నదికి ఆకస్మికంగా వచ్చిన వరదలో కొట్టుకుపోయిన ఆర్మీ జవాన్ లాన్స్‌నాయక్ నీరడి గంగాప్రసాద్ (27) భౌతికకాయం గురువారం లభ్యమయ్యింది. గంగాప్రసాద్ మృతితో ఆయన స్వగ్రామం సాలూరా మండలం కుమ్మన్‌పల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. పశ్చిమబెంగాల్ సరిహద్దులో భార్యతో గంగాప్రసాద్ నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య శిరీష, ఇద్దరు కుమారులు ఉన్నారు. గంగాప్రసాద్ గల్లంతు వార్తను సైనిక అధికారుల ద్వారా తెలుసుకున్న గంగాప్రసాద్ తమ్ముడు సాయి సుధాకర్, మరో కజిన్ దిలీప్ సంఘటనా స్థలానికి బుధవారం బయల్దేరి వెళ్లారు. గంగాప్రసాద్ భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం లేదా శనివారం ఉదయం కుమ్మన్‌పల్లికి తీసుకువచ్చే అవకాశం ఉంది. కుమ్మన్‌పల్లిలో గంగాప్రసాద్ భౌతికకాయానికి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

**ఇలా జరిగింది**

కాగా, సైనికాధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఆర్మీ జవాన్ లాన్స్‌నాయక్ గంగాప్రసాద్, ఇతర సైనికుల బృందం విధి నిర్వహణలో భాగంగా భారత–చైనా సరిహద్దుకు పశ్చిమబెంగాల్ సరిహద్దులోని ఆర్మీ క్యాంప్ నుంచి 20 రోజుల కిందట వెళ్లింది. ఉత్తర సిక్కిం రాష్ట్రంలో తీస్తా నది తీరంలో లాచన్ వ్యాలీ వద్ద బుధవారం ఈ సైనికుల బృందం క్యాంప్ ఏర్పాటయ్యింది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత క్లౌడ్ బ్రస్ట్ కావడంతో భారీ వర్షాలకు తీస్తా నదికి భారీ వరద వచ్చింది. దీంతో సైనికులు బసచేసిన ప్రాంతం వరద ముంపునకు గురైంది. దీంతో 23 మంది సైనికులు కొట్టుకుపోయారు. గురువారం గాలింపు చేపట్టగా ముగ్గురు విషమ పరిస్థితిలో సజీవులుగా దొరకగా, 16 మంది విగత జీవులై కనిపించారు. మిగతావారి కోసం గాలింపు జరుపుతున్నారు.

**పేద కుటుంబంలో పుట్టి.. ఆర్మీలో ఉద్యోగం సాధించి:**

గంగాప్రసాద్ పేద వ్యవసాయకూలీ కుటుంబంలో 1996 మే 14న కుమ్మన్‌పల్లిలో జన్మించాడు. విద్యాభ్యాసం చేస్తుండగానే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో మూడుసార్లు పాల్గొన్నాడు. చివరిసారిగా ఆర్మీ జవాన్‌గా 2016లో ఎంపికయ్యాడు. గురువారం సాయంత్రం తల్లిదండ్రులకు సమాచారం అందడంతో పుట్టెడు దుఃఖంలో మునిగిపోయారు.

**బోధన్ ఎమ్మెల్యే షకీల్ దిగ్భ్రాంతి**

ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ ఇకలేరన్న సమాచారం అందడంతో బోధన్ ఎమ్మెల్యే షకీల్, బీఆర్ఎస్ నాయకులు గురువారం దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. గంగాప్రసాద్ కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే షకీల్ ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ మృతికి బోధన్ ఎంపీపీ చైర్మన్ బుద్దె సావిత్రి రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు గోగినేని నర్సయ్య, బుద్దె రాజేశ్వర్ తదితరులు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**FOR LEASE/RENT**

★1000 Sq.ft కమర్షియల్ స్థలం (గ్రౌండ్ ఫ్లోర్), ఇ.నెం.5-5-255, వివేకానందకాలనీ, ప్రియడిలక్స్ రోడ్, కామారెడ్డి నందు లీజ్/కిరాయికి ఇవ్వబడును. సం॥ 8185975007, 9849567007
NTZ-309190

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**ఉచిత శిక్షణ**

★ఎస్‌సి నిరుద్యోగ యువతీ యువకులకు 18-35 సంవత్సరాలవారు ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన వారికి విజువల్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, డిజిటల్ మార్కెటింగ్‌తోపాటు లైఫ్ సైన్సెస్, సాఫ్ట్‌స్కిల్స్ కోర్సులలో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జ్ఞాన సుధా ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డి.శ్రీనివాసరావు తెలిపారు. శిక్షణా కాలంలో హాస్టల్ సౌకర్యం కలదు. ఆసక్తి ఉన్నవారు 7671980899, 9494293610 నెంబర్లలో సంప్రదించాలన్నారు.
NT-317970

**ANAGHA**
స్టాఫ్ కావలెను
టెంపరరీగా (అక్టోబర్ 22 తేదీ వరకు) పనిచేయుటకు డిగ్రీ స్టూడెంట్స్ కావలెను.
సమయం :
10 AM to 10 PM/1PM to 10 PM
Daily 500/-
ఆసక్తిగలవారు ఈ క్రింది నంబర్లకు సంప్రదించండి!
అనఘా షాపింగ్ మాల్
ఆర్.పి. రోడ్, నిజామాబాద్
9666195977, 9618195307

**CHANGE OF NAME**

★I, PADALA NARSA GOUD, R/o. H.No. 13-81/1/A, Sri Ramnagar, Bheemgal, Nizamabad-503 307, TS. Changed My Name as PADALA RAJESHWAR GOUD, S/o. Padala Dasha Goud.
NT-318137

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.